# తెలంగాణమే ఆంధ్రప్రదేశ్!




డాక్టర్ ఎబికె ప్రసాద్

# తెలంగాణమే
# "ఆంధ్రప్రదేశ్"

రచన
**డాక్టర్ ఎ.బి.కె, ప్రసాద్**

ప్రచురణ
శ్రీ కె.ఆర్.కె.యం. మెమోరియల్ అకాడమి ఆఫ్ ఫైన్ ఆర్ట్స్
హైదరాబాద్

**Telanganame Andhra Pradesh**
**By Dr. A.B.K. Prasad**

Second Edition - 2012

Copies: 1,000

© Author

**Price : Rs. 100/-**

Copies available at:
Visalandhra Book House,
Novodaya Book House

Cover Design by :
**Mohan**

Printed at:
**Anupama Printers**
126, Shanthinagar, Hyderabad-500028
Phone: 040 233919364 Email: anupamaprinters@yahoo.co.in



తెలుగు భాషా సంస్కృతులకు ఎనలేని సేవలందిస్తూ అకుంఠితమైన తపనతో తెలుగు ప్రజలలో సాంస్కృతిక పునరుజ్జీవనోద్యమానికి దోహదం చేస్తూ ప్రజల మన్ననలు పొందిన ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు, నా ఆప్తమిత్రులు, నిరాడంబరతకు నిండు మనసుకు ప్రతీకగా ఉన్న మాన్యశ్రీ మండలి బుద్ధప్రసాద్‌కు –

స్నేహవాత్సల్యంతో ఈ రచన నా ఆత్మీయ కానుక.

హైదరాబాద్
09-06-2010

- డాక్టర్ ఎబికె ప్రసాద్

"నందనోద్యాన సౌందర్యమ్ము నెగబోయి
గోదావరి ముఖాన **కోససీమ,**
సుఫలసంపత్సస్య సురభియై మెరయు
కృష్ణారవశ్యామ **గుంటూరుసీమ,**
ధవుని పోరి కదల్చి కవిని నేరిమిగెల్చి
మీరిన జాణ **నెల్లూరిసీమ**
ఆంధ్రదిగ్జయ పతాకాలంకృతమైన
రతనాలయంగడి **రాయలసీమ**
**నేలనాలుగు చెరగుల నిగ్గుదేలె**
**రాణసూయాణమై తెలంగాణరేఖ**
తమ్ముడా! మాయనిత్తువే తల్లివన్నె?
చెల్లెలా! చిన్నబుత్తువే తల్లిచిన్నె?

**- రాయప్రోలు**

"పుట్టు గుణమో! మట్టిగుణమో!
నీటి గుణమో! గాలిగుణమో!
*అన్నపూర్ణ నామాంకిత ఆంధ్రావని సౌభాగ్యమో?*
సేద్యమంటే సంబరపడు కాపుబిడ్డ తెలుగువాడు
చెట్టుకొట్టి, మెట్టతవ్వి, కంపపొదల నరికి కాల్చి
**పుడమిదున్ని పండించిన మొదటివాడు తెలుగువాడు"**

**- ప్రజాకవి కాళోజినారాయణరావు**

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | రాష్ట్ర సమైక్యతకు 'ఏడుగడ' యువశక్తే! | 1 |
| 2. | తెలుగు ప్రాంతాలూ, తెలుగు ప్రజలూ వెరసి – "తెలంగాణం" ! అదే "ఆంధ్రప్రదేశ్" | 11 |
| 3. | "ఆంధ్ర' శబ్దం అంటే ఎలర్జీ దేనికి? తెలుగు వారంతా ఆంధ్రులే! | 27 |
| 4. | ఈ 'వలసవాదా'నికి పునాదులు లేపింది ఎవరు?! | 41 |
| 5. | సమస్యలకు పరిష్కారం విడిపోవడంలో కాదు, కలిసి ఉండడంలోనే.... | 50 |
| 6. | తెలంగాణ ఏ ఒక్కరి జాగీరు కాదు! 'వలసవాదం' పాలకవర్గాల కుట్ర | 58 |
| 7. | ఉత్పత్తి సంబంధాలు మారనంత కాలం వేర్పాటు ఉద్యమాలు మిగిల్చేవి కన్నీళ్ళే! | 62 |
| 8. | సమానాభివృద్ధి ఒక్కటే పరిష్కారం | 68 |
| 9. | 'తెలంగాణా జెండా అఖిలాంధ్ర పతాకం అయితే'... | 74 |
| 10. | చరిత్ర తెలియని 'బొబ్బిలిదొర':! 'ఆంధ్ర పితామహు'ని ఓనమాలు! | 80 |
| 11. | రూపం, స్వభావం మార్చుకున్న 'సత్యాగ్రహాలు'! | 84 |
| 12. | కుమార రత్నం కొల్లగొట్టిన 'శ్రీకాకుళం బ్లూస్'!! | 90 |
| 13. | రాజ్యాంగానికి వక్రభాష్యాలు ! | 96 |
| 14. | కె.సి.ఆర్.పైన మావోయిస్టునేత ప్రచార 'బాంబు'! | 102 |
| 15. | ఆడలేక 'అంతర్యుద్ధం'! | 109 |
| 16. | 'మావో'ను 'వోమా'గా తిరగేసి చదవొద్దు! | 114 |
| 17. | నెహ్రూ ప్రకటనను సాగలాగిన సుష్మా ! | 120 |
| 18. | బహుళ భాషా, సంస్కృతుల సంగమ స్థలం హైదరాబాద్ | 130 |
| 19. | చరిత్ర వక్రీకరణలో "ముస్లిం రచయితల వేదిక" | 141 |
| 20. | దేవులపల్లి డాక్యుమెంటు : జాతుల సమస్య : ప్రత్యేక తెలంగాణా | 149 |
| | ఆంధ్రజాతి సమైక్యతకు అనుబంధాలు | 157 |

## రాష్ట్ర సమైక్యతకు 'ఏడుగడ' యువశక్తే!

**తె**లంగాణ సాంస్కృతి కోద్యమ నాయకులలో ఒకరుగా, నిస్వార్థంగా నిరంతరం ప్రజాపక్షం వహించిన ప్రజాకవులలో అగ్రశ్రేణి కవిగా వెలుగొందిన కాళోజీ నారాయణ రావు

"మన వంటివాడు సామాన్యుడు
మనిషికి మనసిచ్చిన వాడ" ని

ఎవరిని వర్ణించాడో ఆ మహాకవి శ్రీశ్రీని

"ప్రజలసిరి ఈ శ్రీశ్రీ
ప్రజాక్రోధ ఈ శ్రీశ్రీ"

అని ఎందుకన్నాడో తెలుసు కోవాలంటే కొందరు నాయకుల ఉద్యమాల స్వరూప స్వభావాల గురించి కాచివడపోసిన శ్రీశ్రీ చెప్పిన మాటల్ని విని తీరవలసిందే. మన రాషంలో ఒక చారిత్రాత్మక నిరంతరాందోళన చరితార్థమయిన రోజున జరగబోయే పరిణామాల గురించి ఇలా భవిష్యద్దర్శనం చేశాడు.

"ఈ రాష్ట్రం ఇదిగో ఇప్పుడే చెబుతున్నా
ఉత్సాహం ఉప్పొంగుతుంది నిజమే
ఏదో కొందరి సదుపాయానికేర్పడలేదు
ఎవరో కొందరు ఉద్యోగులకని ఏర్పడలేదు
ఉత్సవాలు జరుగుతాయ్ నిజమే
కాని ఆ లాంఛనాలన్నింటి తర్వాత
పాటలూ ప్రసంగాలూ జయజయధ్వానాలూ చల్లబడ్డ తర్వాత
సంబరాల తర్వాత
సంపాదకీయాల తర్వాత

సామాన్య మానవుడి భుజస్కంధాల మీద
సమస్త భారం పడుతుంది
అతనిదీ ఈ రాష్ట్రం
అతని కోసం ఈ రాష్ట్రం
పెత్తనం చెయ్యాలని ముందుకొచ్చే
పెద్దలిది గ్రహించాలని హెచ్చరిక"

అని శ్రీశ్రీ తెలుగువారందరి తరపున అయిదు దశాబ్దాల నాడే నాటి పాలకుల్నీ రాబోయే పాలకుల్నీ హెచ్చరించాడు. అంతేగాదు, ఓటూ, సీటూ తప్ప అసలు సమస్యల్ని పక్కదార్లు పట్టించే వాళ్లను ఒక కంట కనిపెట్టి ఉండాలని కూడా హెచ్చరించాడు. ఇక్కడ "తెలుగువాడు ఎన్ని జెండాలైనా పట్టుకుని ఊరేగగలడ"ని నాలుగు మొట్టికాయలు గట్టిగా మొడుతూ, ప్రజలకూ, రాష్ట్రానికీ ఏ కీడూ వాటిల్ల కూండా దేశాన్ని కాపాడుకోవాలంటే ఏం చెయ్యాలో కూడా చెప్పాడు. అందుకు మొదటి షరతుగా శ్రీశ్రీ మనల్ని "మానవుడి జెండా" ను పట్టుకోమన్నాడు. అప్పుడు దొరుకుతుంది అసలు సమస్యలకు పరిష్కారం అన్నాడు. ఏమిటా పరిష్కారం? మానవుల మధ్య, సమాజాల మధ్య రాష్ట్రాల మధ్య, ఒకే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల మధ్య అసమ ఆర్థిక సంబంధాలనూ, అసమానతలనూ పెంచిపోషించే పెట్టుబడిదారీ వ్యవస్థకు దేవిడీమన్నా చెప్పాలన్నాడు. అప్పుడు మాత్రమే ప్రజలు సుఖశాంతులతో బతకగలరన్నాడు.

అప్పుడు మాత్రమే
"విడిపోవడం అంటే
చెడిపోవడం అని
చించడం సులభమే కాని అతికించడమే కష్టమనీ
నిర్మూలనం కంటె నిర్మాణమే నయం"

అనీ నచ్చచెప్పగలుగుతామన్నాడు. నెత్తురు పీల్చే చక్రవడ్డీ వ్యాపారస్తులూ, స్వేచ్ఛా వ్యాపార ప్రవక్తలూ డబ్బుతో ఏమైనా కొనగలం అనుకుంటున్నారు, కాని

"డబ్బుసంచుల్తో అమ్మని కొనలేరు
అభిమానాన్ని కొనలేరు
ఆత్మల్ని కొనలేరు
పాపం అమాయకుడీతెలుగువాడు"

అన్నాడు శ్రీశ్రీ. ఈ దృష్టితోనే ఆయన "ఏ ప్రాంతం ప్రజల కోరికలూ అర్థరహితం కావనీ", వాళ్ల తరపున వకాల్లా పుచ్చుకునే 'వి-నాయకుల' నడవడి, వ్యాఖ్యానాలే అర్థరహితాలన్నాడు!

ఈ పూర్వరంగంలో ఇటీవల రాష్ట్రంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు చూస్తే తెలుగువాడు, దేశంలోనే భాషాప్రయుక్త రాష్ట్రోద్యమాలకు, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకూ తొలి పూజలు చేసి, ఒకే భాష మాట్లాడే తెలుగువారంతా, పరాయి పాలకుల, విదేశీ వలస పాలకుల దాష్టీకాలమధ్య చెట్టుకొకరు, పుట్ట కొకరుగా చెల్లాచెదరైపోయిన తెలుగువారంతా ఒక్క రాష్ట్రంగా ఏర్పడి తమ ఇల్లు తాము చక్కదిద్దుకోవాలని బయలుదేరాడు. అదేమంటే, ఒకనాడు 'మగధ' వరకూ జెండా పాతినవాడినన్నాడు, 'బర్మా నా పంట పండిన చేను' అన్నాడు; మధ్య భారతంలో ఒకనాడు నా మాటే చెల్లుబాటయిందని చాటుకున్నాడు; అస్సాంలో తెలుగు అందాలు తేజరిల్లాయన్నాడు; బీహారులోనూ పీఠమెక్కానన్నాడు; వంగభూమికి వన్నె, వాసీ కూర్చి పెట్టానన్నాడు, బొంబాయి ఒకనాటి నా విలాసభూమి అని విర్రవీగాడు; అటు మైసూరు సీమ, పెనుగొండ కొండ ఆంధ్ర-కన్నడ "రాజ్యలక్ష్ముల అరితి నీలపుదండ" అన్నాడు; ఇటు మధురలో నా పలుకు పంచదార పలుకై చెల్లిందన్నాడు; తనను సింహళం ఒకనాడు అక్కున చేర్చుకున్నదన్నాడు; ఆఫ్రికా ఖండమే ఒకనాడు తన విహార భూమిగా ఉందని గొప్పలు చెప్పుకోగలిగాడు; నా తెలుగు తియ్యందనాలు చూసి బ్రౌన్ మహాశయుడు భాషకు బ్రహ్మరథం పట్టాడని మురిసిపోయాడు; తెలుగు తీవికి మెచ్చిన ఇబ్రహీమ్ కులీకుతుబ్‌షా ప్రభువు కానుకలిచ్చాడని సంతోషం పట్టలేకపోయాడు; తెలుగు ఒంపులు చూసి మహారాష్ట్ర శాహజీ దానికి పరిచర్యలు చేశాడని పరిపరివిధాల చెప్పుకున్నాడు; చివరికి తేనెలొలికే తేటతెలుగు పాట వినీ, దాని నీటు కనీ అరవలంతా (తమిళులు) తన భాషకు దాసులయ్యారని పొంగిపోయాడు.

కాని, ఇంట్లో ఈగలమోత, బయట పల్లకీ మోత అన్నట్టుగా, ఇంతగా రచ్చగెలిచిన తెలుగువాడు ఇంటిని గెలుచుకోలేకపోయాడు! ఏ 'జన్యు' లక్షణమో తెలియదుగాని తన ఇంటికి తానే నిప్పుపెట్టుకోడానికి అలవాటు పడ్డాడీ అభాగ్యుడు! భాషా విప్లవానికి దూరమైన తెలుగువాడు భావవిప్లవానికి కూడా దూరంగా జరగడానికి అలవాటుపడ్డాడు, అరవడంలో మాత్రం అగ్రనాయక స్థాయికి చేరుకున్నాడు. లేకపోతే ఏంటి చెప్పండి? దేశంలోనే తొలి భాషా ప్రయుక్త రాష్ట్రాన్ని - ఆంధ్రప్రదేశ్‌ను - సాధించుకున్న తెలుగువాడు ఎవరో కొందరు కుటిల బుద్ధి గల రాజకీయుల స్వార్థ ప్రయోజనాలకు తనకు తాను బలిపశువు కావలసిన అవసరం దేనికొచ్చినట్టు ?

## రెండు ప్రాంతాల్లో ఆంధ్రోద్యమాల వెల్లువ

భారతదేశంలోని బ్రిటిష్ వలస సామ్రాజ్య పాలనను వదిలించుకడానికి జాతీయోద్యమ కాలంలో జాతీయ సమైక్యత కోసం, భాషా రాష్ట్రాల వాంఛను నాటి జాతీయ కాంగ్రెస్ నాయకులు జవహర్‌లాల్ నెహ్రూ, పటేల్‌లు వ్యతిరేకించి ఉండవచ్చు. కాని జాతీయ సమైక్యతకూ, ఒకే భాష మాట్లాడే ప్రజలు పరాయి పాలన మూలంగా పరాయి పంచల్లో చెల్లాచెదరై ఉన్నప్పుడు వారిని భాషా ప్రాతి పదికపైన ఒకే రాష్ట్రంగా సమీకరించాలన్న వాంఛకూ మధ్య వైరుధ్యం లేదు. పైగా భాషా రాష్ట్రాలు కావాలన్న ప్రజల న్యాయసమ్మతమైన కోరిక జాతీయ సమైక్యతను మరింత ధృడతరం చేయగలదన్న వాదనను కాంగ్రెస్ పెద్దలు గుర్తించడానికి చాలాకాలం పట్టింది. ఈ లోగా వివిధ ప్రాంతాలలో, ముఖ్యంగా తెలుగునాట అటు బ్రిటిషాంధ్రలోనూ, ఇటు నిజామాంధ్ర (తెలంగాణ)లోనూ దేశ స్వాతంత్ర్య ప్రకటనకు సుమారు నలభై ఏళ్లు ముందుగానే భాషా ప్రయుక్త రాష్ట్ర నినాదం మొలకెత్తింది. 1913 నాటి బాపట్ల మహాసభ నుంచీ 1947 దాకా తెలుగునాట రెండు ప్రాంతాలలోనూ (కోస్తాంధ్ర-తెలంగాణలలో) ఆంధ్రోద్యమాలు ఎనిమిదేళ్ల తేడాతో ప్రారంభమై ఉధృతం కాజొచ్చాయి.

తెలుగుజాతి అంతా ఒక్క రాష్ట్రం కిందకు రావాలన్న మహత్తర సంకల్పానికి 1946లో విశాలాంధ్ర నినాదంపై కమ్యూనిస్టు పార్టీ తొలి బీజాలు నాటగా, కాంగ్రెస్ నుంచి అయ్యదేవర కాళేశ్వరరావు మలి విత్తనాలు నాటారు. ఆ ఊపుతోనే

సమైక్యాంధ్రకోసం మొదటి సారిగా ‘విశాలాంధ్ర మహాసభ’ను కూడా నిర్వహించడం జరిగింది. స్వాతంత్ర్యానంతర దశలో కేంద్ర ప్రభుత్వం, ప్రత్యేక భాషా రాష్ట్రం కోసం తెలుగునాట ఉద్యమం పెరుగుదలను గ్రహించి తొలి చర్యగా ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి వేరుపడలచుకునప్పుడు కోస్తా ఆంధ్ర ప్రాంత ప్రజల మనోభవాలను అంచనా కట్టడం కోసం, మద్రాసు రాష్ట్ర విభజనలోని మంచి – చెడుల గురించి పరిశీలించి ఒక నివేదికను తయారు చేయడానికి కేంద్రం 1948లో ‘ధార్ కమిషన్’ను నియమించింది. అయితే ఈ ధార్ ఎలాంటివాడు? భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు వ్యతిరేకి. సరిగ్గా అదే సంవత్సరంలో జరిగిన జాతీయ కాంగ్రెస్ జయపూర్ మహాసభలో ఒక సంఘాన్ని కాంగ్రెస్ నియమించింది. ఈ సంఘంలో నెహ్రూ, పటేల్, పట్టాభి సీతారామయ్య సభ్యులు. ఈ సంఘానికి మరో పేరు ‘జేవీపీ కమిటీ’. ఇది కూడా తొలుత భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రతికూలమే అయినప్పటికీ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర నిర్మాణం కోసం సాగుతున్న ఉద్యమాన్ని గమనించి ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుకు అంగీకరిస్తూనే, మద్రాసు నగరాన్ని మాత్రం వదులుకోవాలని షరతు విధించింది! దాంతో దాదాపు నాలుగేళ్ల పాటు రాష్ట్ర నిర్మాణం వాయిదా పడింది. దాని ఫలితంగా గాంధీయవాదీ, సచ్ఛీలుడూ, మచ్చలేని ప్రజాసేవాతత్పరుడూ అయిన పొట్టిశ్రీరాములు సుదీర్ఘ కాలంపాటు వ్యష్టి సత్యాగ్రహానికి, ఆమరణ దీక్షకూ సిద్ధమయ్యాడు. మద్రాసు రాజధానిగా ప్రత్యేకాంధ్ర రాష్ట్రం కోసం ఆయన కనీవినీ ఎరుగని ఆమరణ దీక్షను 58 రోజులు కొనసాగించారు. 1952 అక్టోబర్ 19న ప్రారంభమైన ఆయన దీక్ష డిసెంబర్ 15న తుదిశ్వాసతో ముగియవలసి వచ్చింది. భారతదేశ చరిత్రలో, జాతీయోద్యమ కాలంలో జైలులో 65 రోజులపాటు తోటి ఖైదీల హక్కులకు దన్నుగా ఆమరణ దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన జతిన్‌దాస్ తరువాత ఖ్యాతి కెక్కిన మహనీయుడు పొట్టిశ్రీరాములు ఒక్కడే నాటికీ నేటికీ. అలా ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. అపారమైన త్యాగంతో కూడిన ఈ పరిణామానికి ఫలితమే జస్టిస్ వాంఛూ అధ్యక్షతన కేంద్రం ఏర్పరచిన కమిషన్. కోస్తాంధ్రలోని అన్ని పార్టీల నుంచి సేకరించిన అభిప్రాయాల్ని క్రోడీకరించి 1953లోనే నివేదికను సమర్పించడమూ, దాని ఆధారంగా 1953 అక్టోబర్ 1న ఆంధ్ర రాష్ట్రావతరణమూ సాధ్యమైంది.

అలా దేశంలో భాషా ప్రాతిపదికపైన ఏర్పడిన తొలి రాష్ట్రం ఆంధ్ర రాష్ట్రం అయింది. ఆ తరువాత మూడేళ్లకు నిజామాంధ్రను కలుపుకుని సమైక్యాంధ్రగా 1956 నవంబర్ 1న అవతరించిన మలి రాష్ట్రం 'ఆంధ్రప్రదేశ్' అయింది. 1953 నవంబర్ 13న 'విశాలాంధ్ర' ప్రతిపాదించిన మొట్ట మొదటి సంస్థ శ్రామిక తెలంగాణ కార్మిక సంఘమే గాని – 'దొరల సంఘాలు, భూస్వామ్య, జాగిర్దారీ, పటేల్, పట్వారీ సంఘాలు కావని గుర్తించాలి! కథ అంతటితో ఆగలేదు. ఆ తరువాత తొలి ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ విశాలాంధ్ర నినాదం ముందుకొచ్చినప్పుడు దేశంలో రాష్ట్రాల పునర్నిర్మాణ సమస్య పరిష్కారం కోసం (ఎస్ఆర్సీ) ఫజల్ అలీ, హృదయనాథ్ కుంజ్రూ, కేఎం పణిక్కర్‌లతో ఒక త్రిసభ్య సంఘాన్ని నియమించారు. అయితే ఆనాడు సమైక్యాంధ్రను వ్యతిరేకించిన వారిలో కొందరు కోస్తాంధ్ర నాయకులతో పాటు తెలంగాణాంధ్ర నాయకులు కూడా ఉన్నారు– కోస్తాంధ్ర నుంచి ఎన్‌జీ రంగా లాంటి ప్రభృతులు కొందరు కాగా, ఇటు తెలంగాణ నుంచి కేవీ రంగారెడ్డి, చెన్నారెడ్డి, జేవీ నరసింగరావు ఉన్నారు. కాని 1954లో ఈ దృశ్యం అదృశ్యమైపోయి, రెండు ప్రాంతాలలోనూ సమైక్యాంధ్ర కోసం ఒక తల్లి బిడ్డలుగా, తెలుగుజాతిగా ప్రజలలో పెరుగుతున్న తపనకు అనుగుణంగా హైదరాబాద్‌లో మహాకవి శ్రీశ్రీ అధ్యక్షతన విశాల ప్రాతిపదికపైన 'విశాలాంధ్ర' కోసం సదస్సు జరిగింది. ఈ సదస్సులో తెలంగాణ సాంస్కృతికోద్యమ నాయకులలో ఒకరైన మాడపాటి హనుమంతరావు పాల్గొన్నారు. వారితో పాటు మెహదీ నవాజ్‌జంగ్, మందుముల నరసింగరావు, నరేంద్రజీ ప్రభృతులు విశాలాంధ్ర ఏర్పాటుకు అనకూలంగా వచ్చారు. అంతకన్నా విశేషం– సమైక్యాంధ్ర కోసం వెన్నుదన్నుగా నిలిచి సంపూర్ణ మద్దతు ప్రకటించడమే గాక, తెలుగుజాతి మనుగడకు సమైక్యాంధ్ర రాష్ట్రమే 'ఏడుగడ' కాగలదని చెప్పిన దూరదృష్టిగల దార్శనికుడు ఆనాటి హైదరాబాద్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న బూర్గుల రామకృష్ణారావు. వారితోపాటు ముస్లిం మైనారిటీ, తదితర అల్పసంఖ్యాక వర్గాలు కూడా విశాలాంధ్రనే కోరుకున్నాయి. ఈ దశలోనే అటు తొలి ఆంధ్ర శాసనసభ కూడా సమైక్యాంధ్ర కావాలని కోరుతూ తీర్మానం చేసింది. 1955లో కాంగ్రెస్ ఉపసంఘమూ అలాగే తీర్మానించింది.

## పెద్ద మనుషుల ఒప్పందం పూర్వాపరాలు

నిజామాంధ్రలో, ఆనాటి ముస్లిం ప్రభువుల నిరంకుశ పాలనలో, తెలుగు వారైన నిజామాంధ్రులు అస్వతంత్రులుగా ఉన్న దశలో తెలుగు నేర్చుకోడానికి, మాట్లాడుకోడానికి స్వేచ్ఛ లేదు. అలాంటి తెలుగు ప్రాంతంలో తెలుగును వ్యాప్తి చేసుకునే స్వేచ్ఛా లేదు, తెలుగు బడులు తెరిచే అవకాశాలు లేవు, ఉన్నా పాలకుల ఆదరవు లేదు. 1895లో హైదరాబాద్‌లో శాసన నిర్మాణ సభ అంటూ ఒకటి నామమాత్రంగా ఏర్పడినా, అందులో తెలుగువారికి ప్రాధాన్యం లేదు; తెలుగు ప్రజలు విశేషంగా ఉన్న తెలంగాణంలో తెలుగువారి విద్యా, వైజ్ఞానికాభివృద్ధిని నిజాం పాలకులు పనిగట్టుకుని ఆటంకపరిచారు; తెలుగును మాతృభాషగా ఎదగనివ్వకుండా, రెండవ భాషగా కూడా వ్యాప్తికాకుండా అడ్డుతగిలారు; తెలుగు ప్రాంతంలోనే తెలుగుకు గౌరవం లేకుండా చేశారు. తెలుగువారి వేషభాషలనూ ఇష్టమొచ్చినట్టు శాసించారు. అంతేగాదు, నాడు నిజామాంధ్ర సంఘం ఉద్దేశించిన 'సంస్కరణ సభలలో (1921) తెలుగులో మాట్లాడేందుకు అనుమతించలేదు. అలాంటి దశలో సభలో తెలుగులో తీర్మానం రాసి, ఉపన్యసించబోయిన ఆలంపల్లి వెంకట్రామా రావును ఎలా తెలుగేతరులు అవమానపరిచిందీ తెలంగాణవాసులు ఈ నాటికీ మరవలేరు. ఈ సంఘటనే యావత్తు నిజామాంధ్ర ప్రాంతాలలో 'ఆంధ్రోద్యమం' ఆరంభానికీ, 'ఆంధ్ర జనసంఘం' ఆవిర్భావానికీ కారణమయిందని గుర్తించాలి. ఈ చొరవ చేసిన పెద్దలు – బూర్గుల, టేకుమళ్ల, మాడపాటి, పందిటి రామస్వామి ప్రభృతులు. 'నిజాం రాష్ట్రాంధ్ర నిధి'ని ఏర్పాటు చేసిన వారూ వీరే! తెలంగాణంలో 'ఆంధ్రోద్యమాలు' తలెత్తడానికిపునాది ఏమిటి? నిజామాంధ్రులు అడుగడుగునా పొందుతూ వచ్చిన అవమానాలే, నాలుగు వందల ఏళ్లపాటు సుల్తానుల, నవాబులు పాలనలో నిజామాంధ్రులు రద్దు చేసుకోలేని వెట్టిచాకిరీ వ్యవస్థను, జాగిర్దారీ, పటేల్, పట్వారీ, భూస్వామ్యవ్యవస్థను రద్దు చేసేందుకు ఉద్యమించిన మహోద్యమం లక్షలాది ఎకరాలను పేద సాదలకు పంచిపెట్టిన మహా ఉద్యమం– కమ్యూనిస్టుల నాయకత్వాన ప్రారంభమై సుదీర్ఘకాలం కొనసాగిన తెలంగాణ రైతాంగ పోరాటం తప్ప మరొకటి కాదు. సుమారు నాలుగువేల మంది యువకిశోరాలను పోగొట్టుకున్న ఆ మహోద్యమంతో, నేటి పదవీ వ్యామోహరపరుల అరకొర సత్యాగ్రహాలను పోల్చి టీవీ మాధ్యమాలు చూపడం పెద్ద అపచారమని గుర్తించాలి!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1360**

* * *